LVPEI

So that all may see

L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

# 2030నాటికి భారతదేశంలో పొడి కంటి వ్యాధివలన 27.5 కోట్ల జనాభా ప్రభావితమవుతారని అంచనావేసిన ఎల్విపిఇఐ అధ్యయనం

*స్థానికంగా రూపొందించిన ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డ్ వ్యవస్థ సాధ్యపరచిన వైద్యశాస్త్రంలోని మొదటి పెద్ద డేటా అధ్యయనం*

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, 2019**: ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థకు చెందిన పరిశోధకులు 1.45 మిలియన్ల రోగులపై నిర్వహించిన ఒక పొడి కంటి వ్యాధిపై అధ్యయనం ఇటీవల "ది ఆక్యులర్ సర్ఫేస్" అనే ఒక ప్రతిష్టాత్మక, సహచరులచే సమీక్షించబడే అంతర్జాతీయ పత్రికలో ప్రచురించబడింది. **డా సాయన్ బసు మరియు డా ఆంథోనీ విపిన్ దాస్** ల నేతృత్వంలోని ఒక బృందం ఎల్విపిఇఐలో అంతర్గతంగా రూపొందించిన ఐస్మార్ట్ ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డ్ వ్యవస్థను ఉపయోగించి బృందం మిలియన్ల డేటా రికార్డులను విశ్లేషించారు. ప్రస్తుత సంఘటనల సూచి ఆధారంగా, 45% లేదా దాదాపు భారతదేశ పట్టణ జనాభాలో సగం, అంటే అత్యధిక 275 మిలియన్ల ప్రజలు 2030 సంవత్సరంనాటికి ఈ వ్యాధిబారిన పడవచ్చని అధ్యయనం అంచనా వేసింది. గ్రామీణ భారతదేశంలో కూడా ప్రతి సంవత్సరం 17 మిలియన్ల కొత్త పొడి కంటి వ్యాధి రోగులను గుర్తించవచ్చు. ఇది పొడి కంటి వ్యాధిని మధుమేహం లేదా గుండెజబ్బువంటి వ్యాదులకన్నా సాధారణంగా, ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్యగా చేస్తుంది.


పొడి కంటి వ్యాధి (డిఈడి)లో వయస్సు, లింగంవంటి సంబంధిత అదనపు ఆసక్తిదాయకమైన విషయాలను, అంటే ఇరవై, ముప్పై పడిలో ఉన్న మగవారు, నలభై, యాభై పడిలో ఉన్న స్త్రీలు అధిక ప్రమాద దశలో ఉన్నట్లు అధ్యయనం వెల్లడించింది. గుర్తించబడిన ఇతర అధిక ప్రమాద కారకాలలో పట్టణ నివాసం, సామాజిక-ఆర్థిక ఉన్నతస్థాయి, మరియు వృత్తి (కంప్యూటర్-ఆధారిత వృత్తులు) వంటివికూడా ఉన్నాయి.

"పొడి కంటి వ్యాధివంటి ఒక క్లిష్టమైన స్థితికి చికిత్సచేయడంపట్ల ఒక సమగ్ర సామాజిక ఆరోగ్య విధానాన్ని రూపొందించడంలో మొదటి అడుగు స్థానిక జనాభాలో వ్యాధి సాంక్రమిక రోగ విజ్ఞానాన్ని అర్థంచేసుకోవడం. మా అధ్యయనంలో పొడి కన్ను పెరుగుదల ప్రమాదం వృత్తి మరియు సామాజిక సంపత్తితో కూడా సంబంధం కలిగి ఉన్నదని మేము కనిపెట్టగలిగాము. భారతదేశం పెరుగుతున్న మధ్యతరగతి, అధిక వృద్ధాప్య జనాభాతో ఒక పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థకావడంవలన, దేశం డిఈడి మహమ్మారి అంచులలో ఉండవచ్చు" అన్నారు పొడి కంటి వ్యాధి నిపుణులు మరియు ఈ రచనలో ముఖ్య రచయిత **డా ప్రజ్ఞా రావ్**.


"ఐస్మార్ట్ ఈఎంఆర్ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో రూపొందించిన, పురస్కారాలను గెలుచుకున్న ఒక ఎలక్ట్రానిక్ వైద్య రికార్డ్ వ్యవస్థ. ఖచ్చితమైన వైద్య డాక్యుమెంటేషన్లో సాంకేతికత సహాయంతో ఇప్పుడు పరిశోధనకు పెద్ద నిర్మాణాత్మక డేటాసెట్లను వినియోగించడానికి వీలవుతుంది. వ్యాధి నిర్మాణక్రమాలను మరియు చికిత్సలను మెరుగుగా అనుసరించడంలో సహాయపడటానికి, నమ్మదగిన సాక్ష్యాలను రూపొందించడానికి పెద్దమొత్తంలో డేటాను శోధించగలగడమనే ఒక గొప్ప అవకాశాన్ని మనకి కల్పిస్తూ, మానవ

అవగాహనలో ఖాళీలను భర్తీ చేస్తున్నది. ఈఎంఆర్ డేటా పరిమాణం, వైవిధ్యం, వేగం మరియు వేగం యొక్క పరిమాణ స్థాయి భారతదేశంలో వైద్య పరిశోధనలో కొత్త సరిహద్దులను తెరుస్తున్నది" అన్నారు ఐస్మార్ట్ ఈఎంఆర్ రూపకల్పన వెనుక మేధస్సు **డా ఆంథోని విపిన్ దాస్**.

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ సెంటర్ ఫర్ ఆక్యులర్ రీజెనరేషన్ (కోర్) డైరెక్టర్ **డా సాయన్ బాసు** మాట్లాడుతూ "పొడి కంటి వ్యాధి కేవలం దృష్టిని ప్రభావితం చేయడమే కాదు, ఆందోళన మరియు నిరాశకు కారణమవుతూ వారి జీవన నాణ్యతను కూడా భంగపరుస్తూ, తరచుగా వారి వృత్తిపర ఉత్పాదకతను ప్రభావితం చేస్తుంది. త్వరితంగా వ్యాధిని గుర్తించి, సముచితంగా చికిత్స చేయగలిగితే, పొడి కళ్ళ రోగులు సాధారణ మరియు లక్షణరహిత జీవితాన్ని కొనసాగించగలరు. కొన్నిసార్లు పొడి కళ్ళు కీళ్లనొప్పులవంటి తీవ్రమైన వైద్య స్థితులకు సంబంధించి ఉండవచ్చు. నిర్లక్ష్యం చేస్తే ఇది పునరుద్ధరించలేని దృష్టి వైకల్యానికి లేదా అంధత్వానికి దారితీయవచ్చు. అందువలన, ప్రమాదబారిన పడగల వ్యక్తులు, ముఖ్యంగా పట్టణ కార్పొరేట్ సిబ్బందికి ఈ స్థితి గుర్తింపుకు పరీక్ష చేసి, సకాలంలో ఉపశమనం పొందడం అత్యంత ఆవశ్యకం. ఎల్విపిఇఐలో, ఒకేచోట ఈ వ్యాధి తొలి లక్షణాలను గుర్తించే విస్తృత ఆధునిక రోగనిర్ధారణ పరీక్షలు మరియు స్టెమ్ సెల్ చికిత్సతో సహా ఆధునిక చికిత్సా ఎంపికలు అందుబాటులో ఉన్నాయి" అన్నారు.



LV Prasad Eye Institute




**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పధమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్వీపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చ్ ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్వీపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. మరిన్ని వివరాలకు, www.lvpei.org చూడండి.

ఎల్వీపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 19 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 179 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి

హెడ్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్,

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, హైదరాబాద్

ఫోన్: +91 040 23547254, +91 040 30612444; Mobile: +91 9849171895

ఈమెయిల్:: ysreedevi@lvpei.org